


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

శనివారం 11 అక్టోబర్ 2025

పేజీలు - 08



## నవంబర్ 4 నుండి కడప
# పెద్దదర్గా ఉరుసు



**ఉరుసు మహోత్సవాలను.. విజయవంతం చేయాలి !**

**పీఠాధిపతులతో కలిసి ఉరుసు మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) ఉరుసు మహోత్సవాలను నవంబర్ 4 నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించేందుకు... అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప అమీన్ పీర్ దర్గాలోని ముషాయిరా హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ప్రచారం ఏర్పాట్లపై అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి ...వార్త 2వ పేజీలో




# మా కోటా మాకే

## జిల్లాలో రాజుకుంటున్న బీసీ రిజర్వేషన్ల వ్యవహారం

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలనే డిమాండ్ తెరపైకి వస్తోంది. వివిధ కుల సంఘాల నేతలు రోడ్డెక్కారు. బీసీ రిజర్వేషన్లలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు 4శాతం అమలు చేయడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. జీఓ ఎంఎస్ నంబర్ 23, 2007 జూలై 7 ప్రకారం మైనార్టీలకు విద్యా, ఉద్యోగపరమైన రిజర్వేషన్లు తప్ప రాజకీయ రిజర్వేషన్లు లేవనే వాదన తెరపైకి తెస్తున్నారు. కానీ గత మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లలోనే మైనార్టీలకు అవకాశం కల్పించడాన్ని బీసీ నేతలు తప్పుపడుతూ వచ్చే ఎన్నికల్లో ఈ తప్పును సరిదిద్ది బీసీలకు కేటాయించిన సీట్లలో వారే పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు వాదిస్తున్నారు. లేకుంటే ఆందోళన తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి వినతిపత్రం సమర్పించారు. దీంతో జిల్లాలో బీసీ రిజర్వేషన్ల రగడ మొదలైంది.**

- మా సీట్లలో మైనార్టీలు పోటీ చేస్తే సహించం..
- గత కార్పొరేషన్ ఎన్నికల్లో రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది
- కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి బీజేపీ నేత బాలకృష్ణ ఆధ్వర్యంలో ఫిర్యాదు
- 17 సీట్లలో బీసీలే పోటీ చేస్తారు..
- మా హక్కులను మేము కాపాడుకుంటాం : మైనార్టీ నేతలు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇది తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఈ అంశంపై ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉంది. కానీ, ఈ వ్యవహారంతో దేశ వ్యాప్తంగా బీసీ సంఘాల్లో కదిలిక వచ్చింది. తెలంగాణలోలా ఇక్కడ మిగతా 2పేజీలో



## ఎర్ర చందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డి పై
# పీడీ యాక్ట్



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: కరడు గట్టిన అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ ఇరగం రెడ్డి ఏ.ఎరగంరెడ్డి నాగ దస్తగిరి రెడ్డి పై జిల్లా పోలీసులు పిడి యాక్ట్ ప్రయోగించారు. ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్న నాగ దస్తగిరి రెడ్డి ఎనిమిది సంవత్సరాలుగా ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. 2014 వ సం. నుండి వార్త 2వ పేజీలో

## ఉల్లి రైతన్న..
# కంట కన్నీరు

- పెట్టిన పెట్టుబడికి గిట్టుబాటు ధర లేక గిల గిల
- పంటను వ్యవసాయపొలంలోనే వదిలేస్తున్నా వైనం
- అప్పులపాలైన ఉల్లి రైతులు
- కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి
- ఉల్లి రైతులు వేడుకోలు

2లో



దువ్వూరు, మేజర్‌న్యూస్: ఉల్లి రైతు కంట కన్నీరు పెట్టిస్తున్నది. రోజు రోజుకూ ఉల్లిధర పడిపోతుండడంతో రైతులుదిక్కుతోచని స్థితిలో ఉన్నారు. లాభాలు లేకున్నా ఫర్వాలేదు, కానీ పెట్టుబడులు వస్తేచాలు ఆనే ఆలోచన లో అన్నదాతలు ఉన్నారు. అష్టకష్టాలు పడి పండించిన పంటకు ఒక్కసారిగా గిట్టుబాటు ధర పడిపోవడంతో రైతులకు ఏమిచేయాలో తోచడం లేదు. రాష్ట్రంలోనే ఉల్లి పంట సాగులో మొదటి స్థానంలో ఉన్న ఉమ్మడి కడప, కర్నూలు జిల్లా రైతులకు ఆ ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది. ధర

# ఉల్లి రైతులకు ఆదుకోవాలి



కడప మేజర్‌న్యూస్ : ఉల్లి పంటను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలిని కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలిసి వినతి అందించారు. ... వార్త 8వ పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం
11 అక్టోబర్ 2025

# ఉల్లి రైతన్న కంట కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకు పతనం కావడంపై ఇదేమీ ఘోరమంటూ రైతులు లబోదిబో మంటున్నారు. ఉల్లి పంటను విక్రయిస్తే పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు అవడం లేదు. పంట చేతికొచ్చే సమయంలోనే ఉల్లిగడ్డ ధర పడిపోతుందని, నిల్వ చేసుకుందామంటే పాడైపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగ్గిన ధరలతో ఉల్లిగడ్డను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉల్లి గడ్డల ధర పడిపోవడంతో పంటను రైతులు వ్యవసాయ పొలంలోనే వదిలేస్తున్నారు. కొందరు రైతులు మద్దతు ధర లేకపోవడంతో పంటను పొలంలోనే, గొర్రెలకు, పశువులకు వదిలేస్తున్నారు. పంట పండించడానికి భూమిని చదును చేసేందుకు, బయట నుండి అప్పులు చేసి పంట పండిస్తే పండిన పంట ప్రయోజనం లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. దువ్వూరు మండలం దాసరి పల్లె, నీలాపురం, బాలాయపల్లె, మూడిండ్లపల్లె, మదిరేపల్లె, చిన్న సింగన పల్లె, చల్లబాసాయి పల్లె, గొల్లపల్లె, గుడిపాడు, రామాపురం, మీర్జాఖాన్ పల్లె తదితర గ్రామాలలోని రైతులు ఎకరాకు60 వేల నుంచి 70 వేల రూపాయలు పెట్టుబడి పెట్టీ అప్పులో కురుకుపోయామంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. కనీసం కూలీల ఖర్చులు కూడా రావడం లేదంటూ వాపోతున్నరు. వ్యయ ప్రయాసలకోర్చి దిగుబడిని మార్కెట్‌కు తెస్తే కోనేవారే కరువయ్యారని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కనీసం పంట పెట్టుబడి ఖర్చులైనా వచ్చేలా చూడాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కూటమి సర్కార్ ఉల్లి రైతులను ఏ విధంగా ఆదుకుంటుందో వేచి చూడాలి.

# ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డి పై పీడీ యాక్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు కడప జిల్లాలో ఇతని పై 128 కేసులు అందులో 90 ఎర్ర చందనం కేసులు మరియు 38 దొంగతనం కేసులు నమోదయ్యాయి.

గతంలో ఇతనిపై (03) మూడుసార్లు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడమైనది, జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత కూడా ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. ఇతనికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అనేక మంది అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలున్నాయి. ఇతను తమిళనాడు రాష్ట్రం నుండి కూలీలను తీసుకుని వచ్చి జిల్లాలోని అట్లూరు, గువ్వలచెరువు ఘాట్, వీరబల్లి మరియు సుండుపల్లి ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో దుంగలను నరికించి వాటిని దుంగ లుగా చేయించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. దీంతో జిల్లా నూతన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మరోసారి పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు జిల్లా పోలీసు యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది.

# గ్రామంలో శాంతి, సామరస్యంతో జీవించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గ్రామంలో శాంతి, సామరస్యంతో జీవించాలని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణ్ తెలపారు. ఆయన, రూరల్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నమరాజుపల్లె గ్రామంలో ప్రజలకు ఫాక్షన్ ప్రభావం మరియు దాని దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామ ప్రజలకు ఫాక్షన్ ఆలోచనలు మరియు కక్షల సంస్కృతి వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలు దెబ్బతింటాయని, కుటుంబాలు ఆర్థిక మరియు సామాజిక పరంగా నష్టపోతాయని వివరించారు. యువత చెడు మార్గంలో నడిచే అవకాశముందని హెచ్చరించారు. అలాగే గ్రామ ప్రజలు పరస్పర ఐక్యతతో, సఖ్యతతో జీవించాలనీ, ఏవైనా విభేదాలు లేదా వివాదాలు తలెత్తినప్పుడు వాటిని చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతి, సామరస్యం మరియు అభివృద్ధి కొనసాగడం ప్రతి వ్యక్తి యొక్క బాధ్యత అని అన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టా గ్రామ ప్రజలు గ్రామంలో శాంతి భద్రత విఘాతం కలిగించే సమస్య ల పై పోలీసులకు వెంటనే తెలపాలని కోరారు.

# మాకోటా..మాకే!

(మొదటి పేజీ తరువాయి)

42 శాతం రాజకీయ రిజర్వేషన్ బీసీలకు అమలు చేయాలని రాష్ట్రంలో బీసీ నేతలు పల్లవి అందుకున్నారు. అందులో భాగంగా కడప జిల్లాలో బీసీ సంఘాల నేతలు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందని వివరిస్తూ కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి బీజేపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, బీసీ నాయకుడు ఎం.బాలకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ బీసీ నేతలు మైనార్టీ రిజర్వేషన్‌కు సంబంధించిన అంశాన్ని తెరపైకి తెచ్చి బీసీల రిజర్వేషన్లలో మైనార్టీలకు అవకాశం కల్పించడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. కడప కార్పొరేషన్ విషయంలో గత ఎన్నికల్లో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అండర్ ఆర్‌ఓసి నంబర్ 442/ జీఓ1/2020 ప్రకారం 2020 మార్చి 8న రిజర్వేషన్ ప్రక్రియ అమలు చేయడం జరిగింది. ఇందులో బీసీలకు జనరల్ వార్డులలో 9 (27, 9, 47, 28, 38, 4, 35, 32,30) డివిజన్లు కేటాయించారు. బీసీ మహిళల కోటాలో 8 (27, 28, 30, 32, 34, 35, 38, 39) డివిజన్లు ఇవ్వడం జరిగింది. అయితే ఈ 17 సీట్లలో బీసీలు కాక ముస్లింలకు 8 (27, 28, 30, 32, 34, 35, 38, 39) సీట్లలో ప్రాధాన్యమిచ్చి వాళ్లు కార్పొరేటర్లుగా గెలవడం జరిగింది. రాజ్యాంగ హక్కులను హరించినట్లు స్పష్టంగా కనిపిస్తా ఉంది దానిని బీసీ సంఘాల నేతలు ఖండిస్తున్నారు. ఇది రాజ్యంగా ఉల్లంఘనగా బీసీ నేతలు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి జీఓ ఎంఎస్ నంబర్ 23, 2007 జూలై 7 ప్రకారం మైనార్టీలకు విద్యా, ఉద్యోగపరమైన రిజర్వేషన్లు తప్ప రాజకీయ రిజర్వేషన్లు లేవనే వాదన బీసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు 4.5 శాతం విద్యాపరంగా, ప్రభుత్వ ఉద్యోగాలలో తప్ప రాజకీయ రిజర్వేషన్ ఇవ్వలేదని బీసీ నాయకుడు బాలకృష్ణ యాదవ్ గర్తు చేస్తున్నారు. జీవో నెంబర్ 23 కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. కానీ గత కడప కార్పొరేషన్ ఎన్నికల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచారని వారు ఆరోపిస్తున్నారు.

రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని బీసీ సంఘాల నేతలు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని కోరారు.

అదేవిధంగా కడప జిల్లాలోని తాహసీల్దార్‌లకు కొన్ని నిబంధనలు ఇవ్వాలని ఎవరైనా ఈ-కేటగిరీ కింద బీసీ కాస్ట్ సర్టిఫికెట్ దరఖాస్తు చేస్తే వారికి ఆ సర్టిఫికెట్‌లో విద్యాపరంగా, ప్రభుత్వ ఉద్యోగ పరంగా వాడుకోవచ్చు అని ధ్రువీకరించాలని బీసీ సంఘాలు కలెక్టర్ దృష్టికి తెచ్చాయి. వచ్చే కడప కార్పొరేషన్‌తో పాటు ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లలో బీసీలే పోటీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మైనార్టీలు బీసీ సీట్లలో పోటీ చేస్తే వ్యతిరేకిస్తామని స్పష్టం చేస్తున్నారు. జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లిఖార్జున నేతృత్వంలో బీసీ నేతలు సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతున్నారు.

**రిజర్వేషన్‌లో మాకు హక్కు ఉంది..**

బీసీ-ఈ కేటగిరి కింద జీవో నెంబర్ 23 ప్రకారం తమకు బీసీలకు కేటాయించిన సీట్లలో పోటీ చేసే హక్కు ఉందని మైనార్టీ నాయకులు వాదిస్తున్నారు. 2007 నుంచి తాము పోటీ చేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయవద్దని బీసీ నేతలు చెబితే ఎలా? అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. మా హక్కులను మేము కాపాడుకునేందుకు పోరాటం చేస్తామని చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ బీసీ రిజర్వేషన్ రగడ జిల్లాలో రాజుకుంటోంది.

# నవంబర్ 4 నుండి కడప పెద్దదర్గా ఉరుసు

(మొదటి పేజీ తరువాయి)

జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన.. సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాదవి రెడ్డి, కడప నగర మేయర్ ముంతాజ్ బేగం, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ "మన కడపలో మన పండుగ"గా భావించే కడప అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను అందరూ కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. మళ్ళీ ఉరుసు మహొా త్సవాలకు కొన్ని రోజుల ముందుగానే అన్నిరకాల ఉత్సవ ఏర్పాట్లను ఒక్కో శాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవా లన్నారు. కడప నగర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలని, పురుషులకు స్త్రీలకు వేరువేరుగా మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, సురక్షితమైన తాగునీరు ఏర్పాటు చేయాలని, హై మాస్ లైట్లను చేయాలన్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్తు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా.. ఉరుసు మహొాత్సవాలు సమయంలో ఆయా పరిసరాల్లో.. క్రమం తప్పకుండా సోడియం హైపో క్లోరైడ్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఉరుసు మహొాత్సవాలకు వచ్చే భక్తులకు సౌలభ్యం, సమాచారం కోసం. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, ఎయిర్ పోర్టులలో దర్గా కమిటీ తరపున వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అం బులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.అన్ని శాఖల సమన్వయంతో అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

**మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉరుసు ఉత్సవాలు**
**ఎమ్మెల్యే మాధవీ రెడ్డి**

ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మాట్లాడుతూ... శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను..మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. అందుకోసం అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ భాగస్వాములై ఘనంగా నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ అన్నారు. తమ కోరికలు తీరుతాయనే నమ్మకంతో దేశవ్యాప్తంగా ప్రజలు ఇక్కడికి హాజరవుతారన్నారు. అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కూడా భాగస్వామ్యం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.నగర పాలక సంస్థ వారి సహకారం తో..పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు.

**పటిష్ట భద్రతా ఏర్పాట్లు...**



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్ల ను చేయడం జరుగుతుందని, నిర్దేశించిన ప్రాంతాల్లో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అదనపు భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

**ఉరుసు మహొాత్సవ పోస్టర్ ఆవిష్కరణ**

అనంతరం ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవీ రెడ్డి, దర్గా పీఠాధిపతులలు, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రజాప్రతినిధులతో కలిసి ఉరుసు మహొాత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు.

**ఉరుసు కార్యక్రమాలు**

23-10-2025 వతేది రాత్రి 10 గంటలకు నషాన్ మెరవణి మంగళవాయిద్యాల ఖసాయత్ హజరత్ క్వాజ సయ్యద్ షాపీరుల్లా మొహమ్మద్ మూహమ్మదుల్ హుస్సేని చిస్తీవుల్ ఖాదరి వారి దర్గా గుమ్మజు పైకి సమర్పించి పీఠాధిపతి వారు చదివింపులు. 04-11-2025 వ తేది మొదటి రోజు ఉదయం 8 గంటలకు సర్ గిరోలు, షఖీర్లు,ఊరేగింపుతో దర్గా షరీఫ్ షరీఫ్ నకు వచ్చి చదివింపులు ఇచ్చి వారిస్తానంలో బిస్తర్ చేయుదురు. 05-11-2025 వ తేదీ రెండవ రోజు గంధం కార్యక్రమంలో భాగంగా ఉదయం..దర్గా నుండి బాదుల్లా సాహెబ్ మకాన్ వరకుపకీర్ల ఊరేగింపు సాంగ్యం,సాయంత్రం పీఠాధిపతులు దివ్యాసనం, ధ్యాన తపస్సు.రాత్రి గంధం ఊరేగింపు, ఫేతెహ సమర్పణ, ఖవాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 06-11-2025 వ తేదీ మూడవ రోజు.. ఇదార-యే-అమీనియా చిస్తీయా వార్షిక నివేదిక. రాత్రి 9 గంటలకు ఉరుసు మహొాత్సవం, ఎద్దుక బండ్ల చౌహారీ ఖలీఫల చాందినీ, గంధం ఊరేగింపు,చదివింపులు, ఖవాలీ మొదలైన పవిత్ర పుణ్య కార్యక్రమాలు జరుగుతాయి. 07-11-2025వ తేదీ నాల్గవ రోజు తహలీల్ ఫతేహ ఉత్సవంలో భాగంగా ప్రసాద సమర్పణ, సంబందిత హొలీ ప్రార్థనలు, రాత్రి ప్రముఖ విద్వాంసులతో 81వ కవిసమ్మేళనం (ముషాయిరా) జరుగుతుంది. 08-11-2025 వ తేదీ ఐదవ రోజు..రాత్రి 10గంటల నుండి తెల్లవారి 3 గంటల వరకు సమాఖానీ సజ్జదనషీన్ పీఠాధిపతి వారి ఆధ్వర్యంలో ఖవాలీ, ఖురాన్ పఠనం, తదితర కార్యక్రమాలు. 09-11-2025 వ తేదీ ఆరవ రోజు.. ఫకీర్లతో పీఠాధిపతులు వారి వాటర్ గండిలోని హాజరత్ మస్తాన్ స్వామివారి దర్శనం, జెండా ప్రతిష్ట, చదివింపులు.10-11-2025 వ తేదీ చివరి రోజు.. ఫకీర్ల సంఘాలకు జర్రా ప్రసాదం, దస్సకీ ఆవాజ్, పండితులు,విద్వాంసులు, యాత్రికులు, భక్తుల తిరుగు ప్రయాణం.ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్‌ఇర్విన్, తెదేపా నాయకులు ఆర్.శ్రీనివా సులు రెడ్డి, దర్గా కమిటీ సభ్యులు తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, అమీర్ బాబు, వైసిపి నాయకులు సుభహన్ బాషా, పలువురు మైనారిటీ నాయకులు, ఉరుసు ఉత్సవ నిర్వాహకులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పీఠాధిపతుల శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిబిసిడబ్ల్యూఓ పై సమగ్ర విచారణ జరపాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులకు ఆర్ఎస్‌యు వినతి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** డిబిసిడబ్ల్యూఓ పై సమగ్ర విచారణ జరపాలని టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసుల రెడ్డికి ఆర్ఎస్‌యు వినతి వనతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తొండంనాటి ప్రశాంత్ మాట్లాడుతూ కడప జిల్లాకు డిబిసిడబ్ల్యూ అంజల వచ్చినప్పటి నుంచి ఇప్పటికి 25 మంది కడప జిల్లాలో హెచ్ డబ్ల్యూ ఓల్గా విధులు నిర్వహిస్తున్నారని ఇందులో దాదాపు 15 మందికి పైగా షోకాస్ నోటీసులు ఇచ్చి వార్డులను బెదిరించి భయపెట్టి మిమ్మల్ని సస్పెండ్ చేయ కుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాలని కడప నగరంలో పనిచేస్తున్న ఒక వార్డెన్ మధ్యవర్తిగా పెట్టి ఇష్టసారంగా డబ్బులు వసూలు చేస్తా ఉందని ఆయన అన్నారు. కడప జిల్లాలో ఉన్న మూడు డివిజన్ ప్రాంతాలు ఉండగా ముగ్గురు ఏబిసిడబ్ల్యూ వాళ్ల ద్వారా డబ్బులు వసూలు చేయడం జరుగు తోందన్నారు. ఈమె చేతిలో ఇబ్బంది పడుతున్న వార్డెన్‌లో జిల్లాలో అనేకమం ది ఉన్నారని వాళ్ళ అందరితో మాట్లాడి ఆధారాలు సేకరించామని అన్నారు. సంక్షేమం చూడాల్సిన అధికారులే లంచాలకు పాల్పడితే విద్యార్థులకు పోషక ఆహారం ఏ విధంగా అందుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నాయయన్నారు. వీరు ఈ విధంగా చేయడం చాలా బాధాకరమైన విషయమని విద్యార్థులకు పోషకాహారం అందాలంటే వార్డెన్లు నిస్వార్థంగా మెనూ ఫాలో కావాల్సిన అవసరం ఉందని. అధికారులకు లంచాలు ఇచ్చుకోవాలంటే విద్యార్థుల పొట్ట కొట్టక తప్పదని వార్డెన్లు బహిర్గతంగా చెప్తున్నారు. కావున వెంటనే డిబిసిడబ్ల్యూఓ అంజలనీ సస్పెండ్ చేయాలని విజ్ఞప్తిచేశారు.

## పరుగు పందెంలో పి.కుసుమ రాష్ట్ర స్థాయికి ఎంపిక



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, మైదుకూరు మండలంలోని వని పెంట మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల బాలికల సంక్షేమ పాఠ శాలలోని విద్యార్థులు7వ తేదీన మేధా డిఫెన్స్ అకాడమీ లో జరిగిన ఎస్ జిఫ్ అండర్ -19, 4వేల మీటర్ల పరుగు పందెంలో పి.కుసుమ జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినది. మరియు 09వ తేదీన గండిలోని సోషియల్ వెల్ఫేర్ కాలేజ్ నందు జరిగిన అండర్ 19బాస్కెట్ బాల్ ఆట నందు పి. లక్ష్మీ అపూర్వ,జి. అమీరూన్, ఏ. హిమబిందు మరియు హ్యాండ్ బాల్ నందు జి. స్నేహలు జిల్లా స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినారు. వీరిని ఎంజేపీ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ రెడ్డి, ప్రిన్సిపాల్ నిర్మల టీచర్స్ అభినందించారు.

## వర్షపు నీటితో ప్రజలు అవస్థలు

### స్థానిక ఇఓతో కలిసి పర్యటించిన టిడిపి నేత



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వర్షపు నీటితో ఇమామ్ నగర్ ప్రాంతంలోని ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నట్లు టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇఓతో కలిసి ఆయా ప్రాంతాలను పర్యటించారు. అనంతరం షబ్బీర్ మాట్లాడుతూ రోడ్లు, సైడ్ కాల్వలు సరిలేని కారణంగా వర్షం పండినప్పుడు ఈ దుస్థితి నెలకొందన్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలన్న ఇబ్బంది తల్లెత్తె స్థితి ఏర్పడిందన్నారు. సమస్యని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఇఓని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యాసిన్, ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రజలందరికీ ప్రయోజనకరం

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రజలందరికీ ప్రయోజనకరమని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టి.బి.రోడ్డులోని జార్జి కారొనేషన్ క్లబ్ లో వాణిజ్య పన్నుల శాఖ ప్రొద్దుటూరు, కడప డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ గృహోపకరణాలు మరియు వినియోగదారుల ఎలక్ట్రా నిక్ వస్తువుల ఎగ్జిబిషన్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎగ్జిబి షన్లో ప్రదర్శించిన పలురకాల ఎలక్ట్రానిక్ వస్తువులను సందర్శించి జీఎస్టీ తగ్గు దలను అధికారులను వ్యాపారస్తులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్లు జ్ఞానేంద్ర రెడ్డి, రాజా నరసిం హారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్లు చక్రా నాయక్, హనుమంత్, మెప్మా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## లింగాల ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా అనిల్‌కుమార్ శుక్రవారం పదవి, భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా లింగాల ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ లింగాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. అలాగే మండ లంలో ప్రతి ఒక్క గ్రామంలో తిరిగి గ్రామాలలో రౌడీ షీటర్‌లను స్టేషన్కు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే లింగాల మండలం లో ప్రజలు రైతులకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఆయన అన్నా రు. మండలంలో ఎక్కడైనా జూదం, నక్క ముట్టి, అక్రమ మద్యం, బెల్టు షాపులు, గొడవలకు పాల్పడిన, ఇలాంటి వారిపై కేసు నమోదు చేసి వారిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు.

## మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి, వైవియు, మేజర్‌న్యూస్:** ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించిన మూడవరోజు కార్యక్రమాలలో భాగంగా వై వి యు లోని ఉమెన్స్ హాస్టల్ లో ప్రపంచ ఆరోగ్య మానసిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.లలిత మానసిక వైద్య నిపుణురాలు స్త్రీలకు వచ్చే మానసిక సమస్యలు, జబ్బుల గురించి వివరిస్తూ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాల్సిందిగా సూచించారు. యూనిట్ సెవెంత్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యాన్ని గురించి వివరించి ర్యాలీ నిర్వహించి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకొని విజయవంతమైన జీవితం గడపాలని ప్రతిజ్ఞ చేశారు.. మూడవరోజు కార్యక్రమంలో మధ్యాహ్నం యూనిట్ 4 ఆధ్వర్యంలో సెల్ ఫోన్ కు మనం ఎలా బానిసలమవుతున్నామో దానిపై కూడా అవగాహనా కార్యక్రమం ఇసుకపల్లి ఎంపీపీ స్కూల్లో నిర్వహించారు.. యూనిట్ 7 ఆధ్వర్యంలో బాలికల భద్రత యుక్త వయసులో వచ్చే మార్పులు, సైబర్ నేరాలు సోషల్ మీడియా నుండి భద్రత ఎలా పొందాలో వివరించారు... ఈ కార్యక్ర మంలో ఎంబీఏ (హెచ్ ఆర్ ఎం)) మ్యాథమెటిక్స్, సైకాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఫిజిక్స్ మరియు డాటా సైన్స్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### మెడికల్ అధికారి డి.సుమధుర



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బి. సుమధుర తెలిపారు. మైదుకూరులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లిగౌరి స్కూల్ ఎదురుగా గల చౌడేశ్వరి నగర్‌లో గల ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ హాస్టల్‌లో మెడి కల్ అధికారి డాక్టర్ డి. సుమధుర ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా, డా. సుమధుర విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, హాస్టల్‌లో పాటించాల్సిన ఆరోగ్య మరియు పరిశు భ్రత, జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు రాకుం డా తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీ సర్ హాస్టల్ వసతి గృహాన్ని మరియు వంటగదిని తనిఖీ చేశారు. వంట గదిలో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార నాణ్యతను పరిశీలించి, వంట మాస్టర్ లకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించా ల్సిన ఆవశ్యకతను చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజ శేఖర్, హెల్త్ సూపర్వైజర్ డి. వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ ఎల్. నారాయణ రెడ్డి, ఏఎన్ఎం ఎస్. మంజీరా మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే కాశినాయన మండలాభివృద్ధి సాధ్యం



**కాశినాయన, మేజర్‌న్యూస్:** జ్యోతి క్షేత్రం కాశినాయన మండలానికి తల ప్రామాణికం అలాంటి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు, మరియు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ , హోండా షోరూం ప్రొప్రైటర్ ,బసిరెడ్డి. రవీంద్రా రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఏర్ప డినప్పటి నుండి మండల రైతుల పరిస్థి తులపై ఆయన మాట్లాడుతూ, రైతుల ప్రయోజనం కోసం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి కుమారుడు రితీష్ రెడ్డి నిరంతరం శ్రమించి 32 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించిన ఘనత రితీష్ రెడ్డి దేనని ఆయన చెప్పారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల అమల విషయంలో ప్రణాళికాబద్ధంగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో తమ వంతు కృషి చేస్తున్నారని, అందుకే నియోజకవర్గంలో ప్రజల వద్దకే పాలన అనే అంశం పైన ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో చర్చించి వెంటనే పనులను చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రైతుల పక్షాన ప్రభుత్వమిస్తున్న ఆర్థిక భరోస పై నిరంతరం ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నామని అన్నారు. రైతుల పక్షాన అహర్నిశలు కృషిచేసి బద్వేల్ నియోజకవర్గం రెండవ హబ్ గా తయారు చేస్తామని రితీష్ రెడ్డి అన్నారని ఆయన తెలిపారు.

## వేగవంతంగా స్వామిత్వ సర్వే

### డిపిఓ నూర్జహాన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఇండ్లు రోడ్లు ఖాళీ స్థలాలను స్వామిత్వ సర్వేలో గుర్తించి ఆ సర్వేను వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతి అధికారి నూర్జహాన్ సూచించారు శుక్రవారం మండల పరిషత్ సభ భవనంలో గ్రామ పంచాయతి అధికారులతో స్వామిత్వ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఈ సర్వేను వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు ఆస్తి తగాదాలనుతగ్గించి గృహ యజమానులకు చట్టబద్ధమైన ఆస్తికార్డులను ఇవ్వ డం జరుగుతుందన్నారు గ్రామాల్లోని రోడ్లు వాటి నిర్మాణం విస్తీర్ణాన్ని మ్యాపిం గ్ చేస్తామన్నారు అలాగే ఖాళీ స్థలాలను గుర్తించి ప్రభుత్వ ఆస్తులను ఈ సర్వేలో నమోదు చేయడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మండలంలోని గ్రామ పంచాయతి అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

## - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి గోల్ షూట్ బాల్ పోటిలకు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ ఈనెల 11,12 తేదిల్లో చిత్తూరు జిల్లాలోని నెరబైలు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే అండర్-19 పోటిల్లో గురువంశీ, ఆరీఫ్, హరిప్రసాద్, నరసింహ, కాత్యాయని పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధి కూలికి ఈకేవైసీ తప్పనిసరి ఎపీఓ శైలజ

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ప్రతి ఉపాధి హామీ శ్రామికులు ఈ కేవైసి తప్పనిసరిగా ముఖ చిత్ర హాజరు కొరకు గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించి వారి మొబైల్ లోని యాప్ ద్వారా ఫొటో తీసుకోవాలని ఏపిఓ శైలజ పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిబంధనల ప్రకారం వారి యొక్క జాబ్ కార్డు(ఉపాధి పని బుక్) లో ఎంత మంది పేర్లు ఉంటే వాళ్ళందరూ కూడా ఈకేవైసి ఖచ్చితంగా చేయించుకోవాలని తెలిపారు.ఒకవేళ ఈ కేవైసి చేయకపోతే జాబ్ కార్డు ఉపయోగంలో ఉండదని ఉపయోగంలో లేని జాబ్ కార్డును శాశ్వతంగా తొలగించ బడుతుందని తెలిపారు.జాబ్ కార్డులో ఉన్న వారు ఎక్కడ ఉన్న సంబంధిత స్వగ్రామానికి వచ్చి ఈ కేవైసి తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.జాబ్ కార్డ్ లేకుండా ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత పండ్ల తోటల పెంపకం,ఇంటి నిర్మాణం,గడ్డి పెంపకం మొదలగు పనుల లబ్ధి పొందలేరన్నారు.ఇప్పటికే మండల వ్యాప్తంగా దాదాపు 51 శాతం ఈకేవైసి పూర్తియిందని. మిగిలిన వారు కూడా ఆయా గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించాలని తెలిపారు.

# పులివెందల లో ఆగిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ డిమాండ్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో గతంలో ఆగిపోయిన పనులను, వేగవంతం చేసి,డెవలప్మెంట్ కోసం వచ్చినటువంటి నిధులను వెంటనే విడుదల చేసి,అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి,నాయకులు మనోహర్,పులివెందుల నాయకులు గఫూర్ లు శుక్రవారం స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్ లో విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో పాడ పేరుతో అభివృద్ధి కొరకు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించారని గుర్తు చేశారు.ప్రస్తుతం కొన్ని అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి ఉన్నదని ప్రచారం జరుగుతున్నదన్నారు.అలాంటి వాటికి అవకాశం లేకుండా గతంలో టెండర్ పిలిచిన వర్క్స్ అన్ని పూర్తి చేసి ,నిధులు కోరత లేకుండా చూడాలని పాలకులను కోరారు.ముఖ్యంగా పులివెందుల మెడికల్ కళాశాలలో ఎమ్మారై ,సిటీ స్కానింగ్ ,సంబంధించి మిషన్స్ తరలించే ప్రయత్నం జరుగుతున్నదని ప్రచారం జరుగుతుందన్నారు.అట్లాంటి వాటికి అవకాశం లేకుండా ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రజలకు అవసరమైనటువంటి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసుకోవడానికి, ఎమ్ ఆర్ ఐ,తదితర ప్రజలకు అవసరాలైన మందులు,సరఫర చేసి,మరింత మెరుగుపరచాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ప్రజల ద్వారా ఎన్నికైనటువంటి పాలకులు ప్రజల మీద కోపం చూపడం,నిధులు ఆపడం అభివృద్ధిని నిలిపడం సరైనది కాదన్నారు.అధికారంలోకి వచ్చిన ఎవరైన పూర్తి చేయాల్సినటువంటి అవసరం,బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉన్నదని గుర్తు చేశారు.కనుక పులివెందుల నియోజకవర్గంలో ఆగిపోయిన పనులను వేగవంతం చేయాలని కోరారు..

# జస్టిస్ గవాయిపై జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

## లోక్‌సత్తా పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దేవర శ్రీకృష్ణ



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయ మూర్తి గవాయిపై జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లోక్సత్తా పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దేవర శ్రీకృష్ణ పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు లోనే న్యాయవాదుల వాదన జరుగుతున్నప్పుడు జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించడం,రాజ్యాంగ విలువలను కించపరచడమే అన్నారు. ప్రధాన న్యాయమూర్తికే సుప్రీంకోర్టులో భద్రత లేకపోతే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన అనుమానాన్ని వ్యక్తపరిచారు. ఇటువంటి సంఘటనలు మరోమారు జరిగితే దేశ ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడాల్సిన న్యాయవాదిగా రాకేష్ కిషోర్ ఇలా దాడికి పాల్పడడం ఏ మాత్రం సరికాదన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించండి. - ఫారెస్ట్ రేంజ్ అధికారి.



**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన గుడ్డ సంచులను శుక్రవారం ఫారెస్ట్ కార్యాలయం ఆవరణంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పుడమి తల్లడిల్లుతోందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సంస్థ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆస్తులతో పాటు అందమైన ప్రకృతిని పిల్లలకు వారసత్వంగా ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సంస్థ ద్వారా విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం కలిగించేలా పర్యావరణహిత కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారులు కరుణాకర్, భారతి, సీనియర్ అసిస్టెంట్ .శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది రాజేష్, సుజాత, భాష పాల్గొన్నారు.

## దోమలను నివారించేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోండి

### తొట్టిగారి పల్లె వైద్య అధికారి సౌమ్య



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దోమలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, తొట్టిగారి పల్లె వైద్య అధికారి సౌమ్య అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె వనంపుల సచివాలయం పరిధిలోని నంది పల్లె ,టీజీపల్లి లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. దోమలను పూర్తిగా నివారించాలంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వస్తాయన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్యలు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇంటింటిలో నిల్వ ఉన్న నీటిని పారవేయాలన్నారు. దోమల నియంత్రణను ప్రజల సహకారంతో అదుపు చేయాలన్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు. లార్వాను పూర్తిగా నివారిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ, ప్రసాద్, సిహెచ్ఓ జోష్నా, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు,టీబీ సీనియర్ టెక్నీషియన్ బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు అన్నారు.డ్రైడే ఫ్రైడే సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం అబ్దుల్ నబి వీధి నందు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రతి శుక్రవారం ఇంటిలోని పాత్రలను ఇంటి వెలుపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ సూచించారు.దోమలు నిర్మూలించాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ప్రజలకు తెలిపారు.తొట్లలో ,పాత్రల్లో నీరు ఎక్కువ కాలం నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం అబ్దుల్ నభి స్ట్రీట్ వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, సబ్ యూనిట్ అధికారి నాగలక్ష్మి రెడ్డి,ఎం.పి.హెచ్.ఈ.ఓ. ఎస్.బాల పుల్లయ్య,వరదా రెడ్డి, ఏ.ఎన్.ఎం లు శోభన,సుజాత, ఆశాలు లక్ష్మీదేవి, హంషీర, నాగకుమారి పాల్గొన్నారు

## ఏ పి -ఏ జి ఆర్ ఓ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఏ పి -ఏ జి ఆర్ ఓ ఛైర్మన్ శ్రీ మాలేపాటి సుబ్బానాయుడు ని శుక్రవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరమర్శించారు. విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఏపీ ఆగ్రో ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శ్రీ బీద గిరి తో కలిసి పరామర్శిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రామగోపాల్ రెడ్డి , చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడారు. సుబ్బానాయుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

# తేటి శివశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీటెక్ రవి బ్రదర్స్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా నియమితులయ్యిన ఐ ఏ ఎస్ లో తేటి శివశంకర్‌కు బీటెక్ రవి బ్రదర్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం తేటి శివశంకర్ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా నియమితులైన సందర్భంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి,లి తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అభినందనలు తెలియజేశారు.కడప జిల్లాతో అనుబంధం ఐఏఎస్ అధికారి అయిన లోతేటి శివశంకర్ గతంలో కొద్దికాలం కడప జిల్లా కలెక్టర్‌గా కూడా సేవలందించారు. జిల్లాతో ఆయనకు ఉన్న ఈ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయనకు ఈ కీలక పదవి దక్కడం పట్ల బీటెక్ రవి సంతోషం వ్యక్తం చేశారు.?ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడంలో లోతేటి శివశంకర్ విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## శశిభూషణ్ రెడ్డిని కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి దంపతులను అగ్రహారం గ్రామం ఆయన స్వగృహం నందు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ శ్రీమతి నారిశెట్టి సుప్రజమ్మ నాగేంద్ర దంపతులు మర్యాదపూర్వక కలిశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం బిజెపి నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చానా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చానారోజు రమణాచారి, మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై నిత్యవసర వస్తువుల ప్రదర్శన

### - స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగి, ఆర్థికాభివృద్ధి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై నిత్యవసర వస్తువుల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం గత జీఎస్టీ, ప్రస్తుత జీఎస్టీ 2.0 పై విధ్యార్థులకు వివరించారు. ఈ సంస్కరణల ద్వారా స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని అధ్యాపకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు వినోద్, డా.బాలకొండ గంగాధర్, మాధవరావు, రామకృష్ణ, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం, సృజనాత్మకత

### - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తమ విధ్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం, సృజనాత్మకత ప్రదర్శన కనిపించిందని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి పిఇటి లు కృష్ణ ప్రసాద్, జ్యోతి ప్రకాష్, నియాజ్, నాగరాజు ల కృషి హర్షించదగ విషయమన్నారు. విధ్యార్థులకు వీరు అందించిన ప్రోత్సాహం వల్ల మంచి ఫలితాలు సాధ్యమైందన్నారు. ఈ విజయాలు తమ పాఠశాలకు మరింత గుర్తింపు తెచ్చిందన్నారు. మరిన్ని విజయాలు సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, అంకితభావానికి నిదర్శనంగా విధ్యార్థుల ప్రదర్శన నిలిచిందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని అభిప్రాయపడ్డారు.

## ఆదివారం గడియారం వేంకట శేషశాస్త్రి విగ్రహావిష్కరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలోని మున్సిపల్ పార్కు లో ఈనెల 12 ఆదివారం ఉదయం 10 గంటలకు బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ గడియారం వేంకటశేష శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు శివభారతి విద్యాపీఠం కార్యదర్శి గడియారం వేంకట శేష శర్మ తెలిపారు. కాగా ఈ విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. శివభారతి విద్యాపీఠం అధ్యక్షుడు గడి యారం నాగేశ్వర శర్మ, ప్రధాన వక్తగా అన్నదాత సుబ్రహ్మణ్య శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తదితరులు హాజరవుతారని వివరించారు. కావున సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెన్షన్ దారుల సమస్యలపై 12న జిల్లా సదస్సు

### అఖిలభారత నాయకులు రాక సదస్సు జయప్రదం కోసం కరపత్రాలు విడుదల చేసిన పెన్షన్ దారులు



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈపీఎఫ్ 95 పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9000 రూపాయలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు.ఎన్. రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కడప ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పెన్షన్ దారులకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపీఎఫ్ 95 పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన తెలిపారు. పెన్షన్ వ్యవస్థ సంస్కరణల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దాడి అనే అంశంపైఈ నెల 12 న బాలాజీ నగర్ యుటిఎఫ్ టీచర్స్ బిల్డింగ్ హాల్ లో జరిగే జిల్లా సదస్సు జయప్రదం కోసం కడప నగరంలో కరపత్రాల ప్రచారం నిర్వహించారు . దేశ అత్యున్నత న్యాయస్థానం పెన్షన్ బిక్ష కాదు, ఒక హక్కు అని గతంలో తేల్చి చెప్పినా కూడా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి దయా దాక్షిణాలతో పెన్షన్ ఇస్తున్నట్లు భావించి పెన్షన్ రూపకల్పనలు చేసి మోసాలకు పాల్పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈపీఎస్ 95 పెన్షన్ స్కీమ్ గురించి ప్రస్తుతం ఈ స్కీం లో దేశవ్యాప్తంగా 80 లక్షల పైబడి పెన్షనర్లు ఉన్నారని ,అందులో 35 లక్షల మందికి రూ ?1000 లోపు మాత్రమే పెన్షన్ ఇవ్వడం చాలా దుర్మార్గమని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో కనీసం పెన్షన్ రూ 9,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓ పి ఎస్ ని రద్దుచేసి సిపిఎస్ పేరిట అనేక కొత్త పేర్లతో పెన్షన్స్ స్కీములు తీసుకొచ్చి ఉన్న పెన్షన్ వ్యవస్థ చిన్నాభిన్నం చేసి ఉద్యోగులు కార్మికులకు రిటైర్డ్ అయిన తర్వాత స్వేచ్ఛగా జీవించే హక్కును హరించుచున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, హయ్యర్ పెన్షన్ కోసం హైయర్ ఆప్షన్స్ అమలు చేయాలని, పెన్షనర్ల వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని తదితర అంశాలన్నీ ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.పెన్షనర్ల లోపభూయిష్టమైన విధానాలపై ఈ సదస్సులో చర్చించి తగు నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు కోసం జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జిల్లా సదస్సుకు పెన్షనర్స్ అసోసియేషన్ అఖిలభారత కోఆర్డినేషన్ నాయకులు ఎం జనార్దన్ రెడ్డి గారు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు గారు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు .అన్ని రంగాల పెన్షనర్లు ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, కే బుడ్డయ్య ,ఎన్సీఎస్ రెడ్డి, యు వి రమణ, సెల్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహనా



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నూరు మూడవ సచివాలయంలోని గాంధీనగర్ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ నగర్ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి దోమల ద్వారా వ్యాప్తి చేందే డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్,చికెన్ గున్యా,బోదకాలు,మెదడువాపు వంటి వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యత గురించి అవగాహనా కల్పించారు.జిల్లా మలేరియా శాఖ నుంచి పి.శివ శంకర్ రెడ్డి,సబ్ యూనిట్ అధికారి పి.మురళీధర్ దోమకాటు వల్ల వచ్చే వ్యాధులు నివారణకు తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు కార్యక్రమంలో హెల్త్ సూపెర్వైజర్ సుబ్బారామయ్య,ఆరోగ్య కార్య కర్త చెన్నయ్య,ఏఎన్ఎం బాల పుల్లమ్మ,ఆశా కార్యకర్తలు రజిని, శాంతమ్మ, చిన్నక్క,సుమలత, అయ్యావారమ్మ,అర్ హెచ్ టిసి సభ్యులు,ట్రైని డాక్టర్లు, ఎంపిహెచ్ఈఓ రమణయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ వేంకటమ్మ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు చేయాలంటే ప్రతికూలికి ఈకేవైసీ తప్పనిసరి. ఎంపీడీవో



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ముఖ చిత్ర హాజరు కొరకు ప్రతి ఉపాధి హామీ శ్రామికులు మీ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించి ఫోటో వారి మొబైల్ లోని యాప్ ద్వారా తీసుకోవాలని ఎంపీడీఓ పి మహబూబ్ బీ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీ డీవో సభా భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ఇక నుండి ఉపాధి హామీ పనులు చేయాలి అంటే ప్రతి కూలీ ఈకేవైసీ కచ్చితంగా చేసు కోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆమె తెలిపారు. ఈకేవైసీ చేసుకొని కూలీలు మీ ఫీల్డ్ అసిస్టెంట్ లను గాని, మేట్ల గాని వెంటనే సంప్రదించాలని తెలిపారు. నాలుగు రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీ నీ ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా చేస్తున్నామని, మొత్తం మండలంలో జాబు కార్డులు 11578 మంది ఉంటే ప్రస్తుతం 5236 జాబు కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశామని ఎంపీడీవో తెలిపారు. మిగతావి కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## పులివెందుల అర్బన్ ఎస్సైగా శుభాన్ బాధ్యత స్వీకరణ




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా శుభాన్ బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ ఎస్సైగా బాధ్య తలు చేపట్టడం జరిగిందన్నారు శాంతి భద్ర తల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యక్రమాలు జూదం మట్కా తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, పోలీస్ స్టేషన్ కి వచ్చేటువంటి ఫిర్యాదులు సత్వరమే పరిష్కార మార్గం చూపుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పట్ల అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## సెంచరీ ప్లైవుడ్ వారి సహకారంతో మంచినీళ్ల వాటర్ ప్లాంట్ ప్రారంభం

### బద్వేల్ టిడిపి టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి



**బద్వేల్ గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం లోని గోపవరం ప్రాజెక్టు కాలనీ 2 లో సెంచరీ ప్లైవుడ్ వారి సహకారంతో మంచినీళ్ల వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బద్వేల్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటివి తీవ్ర ఇబ్బందులకు రాసిన విషయం తెలుసుకొని సెంచరీ ప్లైవుడ్ సంస్థ వారు స్పందించి కాలనీ వాసుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని కొని యాడారు. అదేవిధంగా కాలనీవాసులు మంచినీటి వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని వారి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం తాసిల్దార్ త్రీభువన్ రెడ్డి సెంచరీ ప్లే వుడ్ ఉద్యోగులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ పై వ్యాపారులకు అవగాహన

## అవగాహన కల్పించిన అసిస్టెంట్ కమిషనర్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** నూతన జీఎస్టీ 2.0 సిస్టమ్ అమలులో భాగంగా 3వ వారంలో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ పులివెందుల లోని మునిసిపల్ కార్యాలయం కాంప్లెక్స్ లో వాణిజ్యపన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ జ్ఞానానంద రెడ్డి, మునిసిపల్ కమీషనర్ రాముడు ఆధ్వర్యంలో పోస్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ శనివారం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో పులివెందుల పరిధిలోని అన్ని ఎలక్ట్రానిక్స్ వ్యాపారులు పాల్గొని తమ ఉత్పత్తులను (టీవీ, ఏసి, ఎల్ఈడి మానిటర్లు మొదలైనవి) ప్రదర్శించారు. జీఎస్టీ 2.0 అమలు పట్ల వ్యాపారులకు అవగాహన కల్పించడం, టెక్నాలజీ ఆధారిత పన్ను వ్యవస్థను సులభతరం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అన్ని వ్యాపారవేత్తలు , పౌరులు ఈ కార్యక్రమానికి హాజరై లబ్ధి పొందాలని వాణిజ్య పన్నుల శాఖ తరఫున విజ్ఞప్తి చేయడం




జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రాజశేఖర్ రెడ్డి ,పుష్పలీల, స్వరాజ్యలక్ష్మి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ ని తిరిగి అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు కృషి చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ పార్టీ ని తిరిగి అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు క్రీయాశీలక సభ్యులు కృషి చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని ఒకటో వార్డు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఆయన అనుభంద విభాగాల పార్టీ కమిటీలలో ఉండే సభ్యులకు మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా లభించే ప్రయోజనాలను క్లుప్తంగా ఒకటో వార్డు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు పందిటి సరోజమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి, కంకర సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్ట బాలాజీ, గుర్రం లావణ్య, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్, మాజీ బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను ప్రజల ద్వారా తిప్పికొట్టాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను ప్రజల ద్వారా తిప్పికొట్టాలని ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు పందిటి సరోజమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి, కంకర సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్ట బాలాజీ, గుర్రం లావణ్య, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్, మాజీ బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కు పెను ప్రమాదం తప్పింది. మండల పరిధిలోని చిలమకూరు గ్రామం సమీపంలో ముద్దనూరు వైపు నుంచి ప్రొద్దుటూరు కు బయలుదేరింది. శుక్రవారం తెల్లవారుజామున సాంకేతిక లోపం వల్ల బ్రేక్ ఫెయిల్ అయ్యి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొంది. ఈ ప్రమాదంలో సుమారు 15 మంది ప్రయాణికులకు ప్రాణహాని తప్పింది. బెంగళూరు నుంచి నంద్యాలకు ప్రవేట్ ట్రావెల్స్ బస్సు బయలుదేరింది. చిలమకూరు సమీపంలోకి రాగానే బ్రేక్ ఫెయిల్ అయ్యి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని రోడ్డుకు అడ్డంగా నిలబడింది. ఈ బస్సులో 15 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ విశ్వనాథరెడ్డి చేరుకొని ట్రాఫిక్ అంతరాయము తొలగించారు.

## యువతలో జాతీయం భావజాలాన్ని పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర

### శతజయంతి విజయదశమి ఉత్సవాలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ఆర్ఎస్ఎస్ శతజయంతి విజయదశమి ఉత్సవాలు నంద్యాలంపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముందుగా భరతమాత దుర్గమ్మ చిత్రపటానికి పూల మాల వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా దేవుడి బద్రీనాథ్ శర్మ, వక్త విశ్రాంతి ఎంపీడీవో విజయ్ రాఘవరెడ్డి, మండల ప్రముఖ రాధాకృష్ణారెడ్డి, శశిభూషణ్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి మోహన్ కృష్ణారెడ్డి అమర్నాథ్ రెడ్డి భాను కోట శివయ్య స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పయనంలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం ప్రధాన స్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో, యువతలో జాతీయం భావజాలాన్ని పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. “ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం లో ఐక్యతా భావం పెరగడం వల్లే దేశం బలపడుతుంది. ఆర్ఎస్ఎస్ భావజాలం అందరికీ స్ఫూర్తినిస్తుంద”ని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడే ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ మహాసభ

### శాంతి, నాయ్యం, సమానత్వం కోసం పోరాడుదాం రండి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శాంతి, నాయ్యం, సమానత్వం కోసం పోరాడుదామని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ నేడే ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ మహాసభ అని తెలిపారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు, అందులో ముఖ్యమైనవి సామాజిక, న్యాయ, ఆర్థిక,రాజకీయ, నియంతృత్వ,మతతత్వ,ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవుతోంది. ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం కడు శోచనీయమైన విషయం అన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే నియంతృత్వ ధోరణి పెరుగుతుందని, కావున ఇలాంటి తరుణంలో ప్రజల జీవన రంగాలన్నింటా సకారాత్మక మార్పు తీసుకోరావడం కోసం చైతన్యవంతులైన ప్రజలతో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహాయ, సహకారాలతో సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పు తీసుకుని వచ్చి ఒక సుందర సమాజం కోసం మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కృషి చేస్తుందని వివరించారు. కావున ప్రజలందరూ సహకరించి ఈ సభకు అత్యధిక సంఖ్యలో హాజరై సభ ను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష సభ్యులు ముక్తియార్ పాల్గొన్నారు.

## జొన్న, మొక్కజొన్న, సజ్జ పంటలు సాగు రైతులు అగ్రిమెంట్ తీసుకోండి

### – మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు సాగు చేసే పంటలలో సీడ్ జొన్న, మొక్కజొన్న, సజ్జ విత్తనోత్పత్తి చేసే రైతులు ఆయా కంపెనీల నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ గాను మండలంలోని సీడ్ జొన్న, మొక్కజొన్న,సజ్జ రైతులు విత్తనోత్పత్తి కింద సాగు చేస్తే తప్పకుండా ఆయా కంపెనీల నుంచి అగ్రిమెంట్ తీసుకోవలెను, అగ్రిమెంట్ తీసుకోవడం వలన సంబంధిత కంపెనీ యొక్క పంట ఆశించిన మేరకు దిగుబడులు రాకపోవడమెడల చట్టరీత్యా రైతుకు కంపెనీ పైన దావా వేసే దానికి అర్హత ఉంటుందని తెలిపారు. కావున రైతులు కంపెనీవారిని, ఆర్గనైజర్ లను, సబ్ ఆర్గనైజర్ లను రైతులు అగ్రిమెంటు తప్పక అడిగి తీసుకొని పంట సాగు చేయాలని రైతులకు వ్యవసాయ అధికారి సూచించారు. అయితే వ్యవసాయ అధికారుల మాటలను అటు రైతులు గాని ఇటు కంపెనీ ఆర్గనైజర్లు, సబ్ ఆర్గనైజర్లు, అగ్రిమెంట్లపై ఏమి విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో గుర్తు తెలి యని యాచకుడు రైల్ వే స్టేషన్ సమీపంలో మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ముడు రోజులు గడిచినా బంధువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, అశోక్, నవీన్, బాల మురళీ, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు మరియు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎన్జీఓ నాయకులు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక టీ.డి.పి అతిధి గృహం లో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యులు రెడ్డెప్పగారి మాదవి ని, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులరెడ్డి ని నూతనంగా ఎన్నికయిన ఎన్జీఓ జిల్లా నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపీ ఎన్జీఓ కడప జిల్లా అధ్యక్షులు గా మూడోసారి ఎన్నికైన బి. హ.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పి.నిత్యపూజయ్యలు వారికి పూల కుండీలు అందజేశారు.నూతన ఎన్జీఓ సంఘం జిల్లా కమిటీ,కార్యవర్గానికి తెదేపా జిల్లా అధ్యక్షులు వాసు, ఎమ్మెల్యే మాధవి లు శుభాకాంక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి,కోశాధికారి టి. శ్రీనివాసులు, జిల్లా నాయకులు బాలపులయ్య, నరేంద్ర,శ్రీను, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల ముఠా అరెస్టు 2 లక్షల విలువగల కాపర్ వైర్ స్వాధీనం

## మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** గత కొన్నాళ్లుగా వివిధ ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులను మైదుకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించి ఎట్టకేలకు గురువారం వీరిని పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 150 కేజీల బరువుగల రాగి ముద్దలు, సుమారు 2లక్షల విలువగల150 కేజీల బరువు గల కాఫర్ వైరును స్వాదినం చేసుకున్నారు., దొంగతనానికి ఉపయోగించిన 3మోటార్ సైకిల్లు మరియు ఏపి39 %ఖదీ% 8852 అశోక్ లైలాండ్ గూడ్స్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డి ఎస్పి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ దొంగతనాల్లో రాపూర్ మండలం, అక్కమాంబాపురం గ్రామానికి చెందిన ఐత వెంకటేశ్వర్లు, పొదలకూరు గ్రామానికి చెందిన కుడుముల రాజేష్, నెల్లూరు రూరల్ మండలం కొత్త వెల్లంటి గ్రామానికి చెందిన పంది శ్రీనివాసులు, పొదలకూరు గ్రామానికి చెందిన పులగల చిన్న మస్తానయ్య, అదే గ్రామానికి చెందిన ఉయ్యాల పోతురాజు, రాపూరు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన గాంగొండి దేవకుమార్ లను అరెస్ట్ చేసినట్లు డి ఎస్ పి రాజేంద్రప్రసాద్ తెలిపారు, వీరు పగలు రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలను దొంగలించే వారని డిఎస్పి తెలిపారు. ఐత వెంకటేశ్వర్లు. కుడుమల రాజేష్ లు ఇద్దరు రాజంపేట మండలంలోని మందపల్లి గ్రామం వద్ద కళ్ళు తీసుకొని బ్రతుకుతుండేవారని అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన సమయంలో ట్రాన్స్ఫార్మర్ కింద పడిన సమయంలో ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ తీసుకొని వెల్లి అమ్ముకోవడం జరిగిందని అమ్ముకోగా వచ్చిన డబ్బులను చూసి ఇదేదో సులభంగా ఉందని గమనించి మిగిలిన నలుగురికి చెప్పడం జరిగిందని. అప్పటినుండి పైన తెలిపిన ఆరుగురు కలిసి నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు. సోమశిల. మర్రిపాడు. పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 ట్రాన్స్ఫార్మర్లను దొంగలించడం జరిగిందని. కడప జిల్లాలోని కాజీపేట. మైదుకూరు. దువ్వూరు. బ్రహ్మంగారిమఠం. బద్వేల్. కాసినాయన. కలసపాడు. బి కోడూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 27 ట్రాన్స్ఫార్మర్లను, మొత్తం 40



ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగలించి అమ్ముకోవడం జరిగిందని డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరు రాత్రి సమయంలో మోటార్ సైకిల్లల్లో మరియు అశోక్ లైలాండ్ గూడ్స్ వాహనం లో వెళ్లే వారని తెలిపారు. పగటిపూట రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో ట్రాన్స్ఫార్మర్ ను పగలగొట్టి మోటార్ సైకిల్ లో మరియు అశోక్ లైలాండ్ గూడ్స్ వాహనాల్లో తీసుకొని వెళ్లి కొంత వైరు అమ్ముకొని వారి ఖర్చులకు వాడుకొని మిగిలిన కొంత కాపర్ వైర్ ను కరిగించి ముద్దలుగా తయారు చేసి కొంత కాఫర్ వైర్ ను కరిగించకుండా అమ్ముకోవాలని పోతున్న క్రమంలో మైదుకూరు - మిట్టమానుపల్లి రోడ్డు ఈశ్వరిదేవి గుహ సమీపంలో ముద్దాయిలు మాట్లాడుకుంటుండగా వారిని పట్టుకుని విచారిస్తే మొత్తం19 కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు.వీరిని అరెస్టుచేసి కోర్టుకు తరలించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎస్ఐ చిరంజీవి, సుబ్బారావు, బ్రహ్మంగారి మఠం ఎస్ ఐ శివప్రసాద్, హెడ్ కానిస్టేబుల్. వెంకటన్న, కె.వి.రమణ, బివి రమణారెడ్డి, ఓబులయ్య, దాదావలి, రాజేష్తి,రుమలేష్, నగేష్, నవీన్ మరికొంత మంది సిబ్బంది పాల్గొన్నారు.

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో వక్తృత్వ పోటీ

### సవాళ్లను స్వీకరించే శక్తి ఈ తరం అమ్మాయిలకు ఉంది.



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సవాళ్లను స్వీకరించే శక్తి, అవకాశాలను అందిపుచ్చుకునే శక్తి ఈ తరం చదువుకున్న అమ్మాయిలకు ఉందని శ్రీ కోటిరెడ్డి శ్రీమతి కోటిరెడ్డి రామసుబ్బమ్మ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా.సలీం భాష అన్నారు. ఈనాడు అందుబాటులో ఉన్న చదువులు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేస్తున్న వివిధ సంస్థలు అమ్మాయిలకు ఈ చొరవను, ధైర్యాన్నిచ్చాయని అన్నారు. మామూలు నేపథ్యాల నుంచి వచ్చి ఈరోజు అనేక పోటీ పరీక్షల్లో అబ్బాయిలను అధిగమించి అమ్మాయిలు విజయం సాధించడం సమాజంలో రేపటి వెలుగులకు నేటి సంకేతాలని అన్నారు. ఎల్ఐసి శ్రామిక మహిళా కో కన్వీనర్ శ్రీకృష్ణ, యూనియన్ నాయకులు అవధానం శ్రీనివాస్, రఘునాథరెడ్డి మాట్లాడుతూ తమ సంఘం ఏర్పడి 75 సంవత్సరాలలో అడుగుపెట్టిన నేపథ్యంలో, త్వరలో కడపలో శ్రామిక మహిళా నిర్వహిస్తున్న నేపథ్యంలో "దేశంలో చదువుకున్న మహిళలముందు ఉన్న అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కడప కోటిరెడ్డి, కోటిరెడ్డి రామసుబ్బమ్మ మహిళా కళాశాల ఆంగ్ల విభాగం మరియు ఎల్ఐసి శ్రామిక మహిళా విభాగం - సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన వక్తృత్వ పోటీలో మొత్తం 20 మంది అమ్మాయిలు పాల్గొన్నారు.వక్తృత్వ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్. బీబీ అయేషా బేగం, ఎస్ షఫీఉన్నిసా బేగం, యమున నిలిచారు. తస్లీమా, సయ్యద్ సానియా కన్సోలేషన్ బహుమతులకు ఎంపికయ్యారు. న్యాయ నిర్ణేతల బృందంగా డా. కె.వి రమణ, పి.సుజాత వ్యవహరించారు.

# మావాట మాకివ్వండి.. బిసి రిజర్వేషపై నిగ్గుతేల్చాలి

### బీసీ రిజర్వేషన్స్ పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బిసి రిజర్వేష్లపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలనిజాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున డిమాండ్ స్థానిక పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేశారని ఆంధ్రప్రదేశ్లో కూడ రిజర్వేషన్ల బిసిలకు రాజకీయా, ఆర్థిక సామాజిక రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడంలేదని, నామ మాత్రపు రిజర్వేషన్లు కల్పిస్తూ బిసిలను రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆయన మండిపడరు.బీసీ రిజర్వేషన్ల వాటాను తేల్చాలన్నారు జనాభా దామాశా ప్రకారం బిసిలకు రావాల్సిన రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వాలు విషలమయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో 60శాతం జనాభా ఉన్న బిసిలకు కేవలం 27శాతం మాత్రమే అమలులో ఉందని అందులో కూడ బిసిలకు అవకాశం కల్పించకుండా రాజకీయ పార్టీలు కుంటి సాకులు చెబుతున్నాయి విమర్శించారు. రాయలసీ మ జిల్లాలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు అనంతపురం చిత్తూరు, కడప జిల్లాలో బిసిలకు ఒకటి రెండు సీట్లు కేటాయించి చేతులు దులుపు కుంటున్నారని ఆరో పించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ బిసిల కు అధిక సంఖ్యలో సీట్లు కేటాయిస్తామని చెప్పినా అది ఆచరణలోకి రాలేదన్నారు. జనాభా ప్రాతిపదికన కనీసం 50 రిజర్వేషన్లు అమలు చేసిన నాడే బిసిలకు నాయ్యం జరగుతుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసిందని అదే విధంగా ఏపి అసెంబ్లీలో కూడ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

# నిరుపేద కుటుంబానికి రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం:

### మానవత్వం చాటుకున్న - ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మానవత్వాన్ని చాటుకుంటూ, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి, తన జన్మదినాన్ని పురస్కరించుకుని నిరుపేద కుటుంబానికి అండగా నిలబడ్డారు. మోట్నుతలపల్లి గ్రామానికి చెందిన దివంగత రెడ్డిబోయిన గంగాధర్ కుటుంబానికి ఆమె రూ. 1,50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది పులివెందుల స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకున్న రెడ్డిబోయిన గంగాధర్కి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ సంతానం ఉన్నారు. గంగాధర్ మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని దీన స్థితిలోకి వెళ్లిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , ఆ కుటుంబానికి అండగా ఉంటానని, ఆర్థిక సాయం చేస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఆయన భార్య ఉమాదేవి తన జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు ఆ కుటుంబానికి చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, ముగ్గురు ఆడపిల్లలకు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున మొత్తం రూ. 1,50,000 రూపాయలను బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ చేసేందుకు ఏర్పాటు చేశారు. ఉమాదేవి చేతుల మీదుగా చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు ఉద్వేగానికి లోనయ్యారు. "మీ రుణం మేము ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిది. కష్టకాలంలో మాకు ముందుకు వచ్చి మా బిడ్డలకు ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషకరం. ఆ దేవుడి ఆశీస్సులతో మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాం" అని వారు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్సీ కుటుంబానికి రుణపడి ఉంటాం మృతుని భార్య, బంధువులు మాట్లాడుతూ, కష్ట కాలంలో తమ బంధువులే పట్టించుకోని సమయంలో, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కుటుంబం 'మేము ఉన్నాం' అంటూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మ శివశంకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు (లడ్డు) తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలి నిర్లక్ష్యం

## నిండు ప్రాణం బలి..

## ప్రాణం ఖరీదు 3 లక్షల..?

## పెద్ద మనుషుల పంచాయతీ..



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఒకప్పుడు వైద్యుల తీరు వైద్యో నారాయణో హరి, ఇప్పుడు కొందరు వైద్యుల తీరు స్వర్గస్థ ప్రాప్తిరస్తు అనే చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజల వాదన. ఎందుకంటే ఈమధ్య కాలంలో పులివెందుల ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం వికటించి మృతి చెందిన సంఘటనలుకొన్ని చోటు చేసుకున్నాయి. సంఘటనలు జరిగినప్పుడు పెద్దమనుషులు రంగ ప్రవేశం చేసి ప్రాణానికి వెలకట్టడం షరా మామూలే అయింది. ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు విచారించకపోవడం దురదృష్టకరం. శుక్రవారం స్థానిక పార్నపల్లి రోడ్డు లో ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలికొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పులివెందుల పట్టణం నగిరి గుట్టకు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి గుత్తి శాలలో సంగీత మాస్టర్ గా పనిచేస్తున్నాడు ఆయనకు ప్రవల్లిక భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే కుటుంబ కలహాలతో వినయ్ కుమార్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. వాంతులు చేసుకుంటున్న వినయ్ కుమార్ ను చూసిన స్థానికులు ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీంతో వైద్యురాలు వినయ్ కుమార్‌కు చికిత్సతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. 24 గంటలు దాటిన తర్వాత రిపోర్ట్స్ వచ్చాక పరిస్థితిని తెలియజేస్తానని వినయ్ కుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మరుసటి రోజు రిపోర్ట్స్ వచ్చాక అంతా బాగుంది, ఏమి ఇబ్బంది లేదు అని చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆయన ఆయాస పడుతుండడంతో వైద్యురాలకు తెలియజేసిన నిర్లక్ష్యం వహించింది అని కుటుంబ సభ్యులు వాపోయారు. వినయ్ కుమార్ ఎక్కువగా ఆయాస పడుతుండడంతో నర్సులు ఇంజక్షన్ వేయడంతో వినయ్ కుమార్ కు మరింత ఆయాసం పెరగడంతో ఈ విషయాన్ని వైదురాలకు తెలియజేశారు.ఆసుపత్రికి చేరుకున్న వైద్యురాలు పరిస్థితి విషమంగా ఉందని, వారికి చెప్పడంతో వారు ముందే చెప్పకుండా ఎందుకు నిర్లక్ష్యం వహించారు అని వైద్యురాలు ను ప్రశ్నించామని వారు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కడప తరలిస్తుండగా వినయ్ కుమార్ మృతి చెందారు.దీంతో వినయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఐ సీతారాం రెడ్డి, ట్రాఫిక్ సీఐ హాజీవలిలు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో వినయ్ కుమార్ కుటుంబ సభ్యుల రోదన ఆకాశాన్నింటింది.



**ఐదు వేలు చెల్లించి మరొక ఆసుపత్రికి తీసుకెళ్లండి**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వినయ్ కుమార్ ను మరొక ఆసుపత్రికి తీసుకుపోవాలంటే ముందుగా బ్యాలెన్స్ ఉన్న 5వేలు చెల్లించాలని సిబ్బంది తెలిపారట? దాదాపు 70 వేల రూపాయలు వైద్య ఖర్చులకు అయిందని 5 వేల చెల్లించేంతవరకు తీసుకుపోవడానికి వీల్లేదని సిబ్బంది చెప్పినట్లు బాధితులు ఆరోపించారు.

**పెద్దల పంచాయతీ ప్రాణం.. ఖరీదు మూడు లక్షలు?**

ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలు నిర్లక్ష్యంతో ఒక వ్యక్తి మృతి చెందితే పెద్ద మనుషులు రంగ ప్రవేశం చేసి ఒక ప్రాణానికి వెల్లకట్టారు. వైద్యురాలు తో చర్చించి మూడు లక్షలు వినయ్ కుటుంబ సభ్యులకు ఇచ్చే విధంగా పంచాయతీ చేసినట్లు సమాచారం.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

### కాంగ్రెస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి బి.నారాయణ రెడ్డి





**చెన్నూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కృషి చేద్దామని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి బి.నారాయణ రెడ్డి అన్నారు. కడపలోని డిసిసి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి గణేష్ యాదవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగిన అన్ని నియోజకవర్గ ఇంచార్జిల,మండల ఇంచార్జీల సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన "ఓటు చోరు గద్దె చోడ్" కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన సంతకాల సేకరణ గురించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి సంబంధించి పలు సూచనలు,సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.

## ఉల్లి రైతులకు ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కనీస మద్దతు ధర 1200 తో ఉల్లి కొనుగోలు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ కార్యాలయంలో కనీసం అధికారులు అందుబాటులో ఉండటం లేదని పేర్కొన్నారు. పంట నష్టం లేదు, ఇన్సూరెన్స్ లేదని పేర్కొన్నారు. ఉల్లి ఇంకో రెండు నెలల పాటు ఉల్లి పంట దిగుబడి ఉంటుందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసుకొని పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినప్పటికి రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను ఆదుకున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. పంట నష్టం జరిగిన 21 రోజుల్లో నష్టపరిహారం అందించామన్నారు. ఈ నెల 15 తేదీ లోగా స్పందించకపోతే ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు

## తలసేమియా బాధితులకు అండగా ఉంటాం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** తలసేమియా బాధిత పిల్లలకు ప్రభుత్వం ద్వారా తగు రీతిలో సహాయ సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిలు తెలిపారు.శుక్రవారం కడప తలసేమియా ఫౌండేషన్ తరుపున చిల్డ్రన్స్ క్యాన్సర్ ఫౌండేషన్ డాక్టర్ రమణ, కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ వారి సహకారంతో కె.ఎం.టి.రాజ గోపాల్, బోన్ మారో ఆపరేషన్ కొరకు సిద్ధపడిన కొంతమంది తలసేమియా తల్లిదండ్రులతో కలిశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి వినతి పత్రం అవ్వడమైనది. బోన్ మ్యారో ఆపరేషన్ కొరకు అయ్యే ఖర్చు కొంత మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయవలసిందిగా కోరడమైనది.అక్కడికి వచ్చిన తలసేమియా పిల్లల వైపు వారు జాలిగా చూస్తూ, తలసేమియా వైద్యం విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్ద మనసుతో మన జిల్లాలో హెచ్.ఎల్.ఏ ఫుల్ మ్యాచ్ అయిన అందరకి తప్పకుండా ప్రభుత్వం నుండి సహాయం అందేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు తలసేమియా పిల్లలు,వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.కడప తలసేమియా అండ్ బ్లడ్ డిసార్డర్స్ ఫౌండేషన్ తరుపున వ్యవస్థాపకులు రవి కృతజ్ఞతలు తెలిపారు


## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముద్ద మారి పల్లె గ్రామానికి చెందిన కొండపోగు ప్రకాశం 60 సం గురువారం రాత్రి 9 గం పురుగుల మందు త్రాగాడు వెంటనే పోరుమామిళ్ళకు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం కడపకు తీసుకువెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ ఉదయం నాలుగు గంటలకు చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేక పురుగుల మందు తాగి చనిపోయినట్లు కలసపాడు పోలీసులు తెలిపారు

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి






**కమలాపురం, మేజర్‌న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన పై నగర పంచాయతీ కార్యాలయం నుంచి మార్కెట్ యాడ్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, ప్రతి షాపు వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జిఎస్టి పన్నులు 5,9,18,28, శాతం రేట్ హాఫ్ టాక్స్ గా ఉండేవని, ప్రస్తుతం తగ్గించిన జీఎస్టీ 5,18 శాతంగా మాత్రమే ఉందన్నారు, అందువలన గతంలో ఉన్న రేట్ ఆఫ్ టాక్స్ కంటే ప్రస్తుతం ఉన్న రేట్ టాక్స్ వల్ల ఒక కుటుంబానికి సగటున 10 నుంచి 15 వేల వరకు సేవింగ్ అవుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు అయిన టీవీ, ఎల్ఈడి టీవీలు, ఎయిర్ కండిషన్లు, తదితర వస్తువుల మీద గతంలో 28% జీఎస్టీ ఉంటే ప్రస్తుతం 18 శాతానికి తగ్గించడం జరిగింద న్నారు. ఫ్రెజర్ కుక్కర్లు, మిక్సీలు, లాంటి వస్తువుల మీద 12% ఉన్న జీఎస్టీ 5% కు తగ్గించడం తో ప్రజలకు ఏడు శాతం లాభం చేకూరుతుందని అన్నారు. నిత్యవసర వస్తువులు, ఫర్నిచర్ లాంటి తదితర వాటిలలో 0% నుంచి 5% వరకు తగ్గించడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ఈ విధముగా నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రతి కుటుంబానికి నెలవారీ ఖర్చులలో 10 నుంచి 15 వేల వరకు సేవింగ్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలు వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం ఏర్పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ప్రహ్లాద్, ప్రభుత్వ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు


## మట్కా రాస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు

### లింగాల ఎస్సై అనిల్ కుమార్



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండల పరిధిలోని పులివెందుల రూరల్ సీఐ ఎన్ వి, రమణ ఉత్తర్వుల మేరకు,లింగాల ఎస్సై అనిల్ కుమార్ డ్యూ టీలో జాయిన్ అయిన తొలి రోజేనే తన చాకచక్యంతో తన సిబ్బందితో కలసి శుక్రవారం సాయంత్రం 4:30 నిమిషాలకు వెలిదండ్ల మరియు తాతిరెడ్డిపల్లి మార్గ మధ్యలో దొండ్లవాగు గ్రామానికి చెందిన నరసింహారెడ్డి కుమా రుడు చప్పిడి.రామాంజనేయ రెడ్డి, (65) అతను మట్కా రాస్తుండగా, ఎస్సై అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి పట్టుకుని అతని వద్ద నుండి 3,200 రూపాయలు నగదు,ఒక పెన్ను మరియు కొన్ని మట్కా స్లిప్పులను స్వాధీనపరుచుకుని,అతనిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## తెల్లపాడు వెంకటయ్యకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలము తెల్లపాడు గ్రామానికి చెందిన సిరిగిరి నడిపి వెంకటయ్యకి బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితిష్ రెడ్డి చొరవతో సీఎం సహాయనిధి రూ.84,456 మంజూరు చేసి చెక్కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ బిజివేముల రోశరెడ్డి తెల్లపాడు పంచాయతీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపసర్పంచ్ కొవ్వూరు చిన్న గురయ్య సీనియర్ నాయకుడు సిరిగిరి పిచ్చయ్య పంచాయతీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిగిరి నడిపి వెంకటయ్య మాట్లాడుతూ నాకు ఆర్థికంగా సహాయపడినటువంటి కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు మరియు రితీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి రుణపడి ఉంటామంటూ తెలియజేయడం జరిగింది.

## మహాదేవయ్యను వెంటనే తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలి



కడప టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమం కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన సానుకూల సిఫార్సులను అమలు చేయని కారణంగా కామ్రేడ్ మహదేవయ్య నాయకత్వంలోని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో తక్షణమే కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సుల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2023 డిసెంబర్ నెలలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చి నాలుగు రోజులపాటు సమ్మెను నిర్వహించిన అనంతరం తపాలా శాఖ ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన అనంతరం ఆ సమ్మెను నిలిపివేయడం జరిగింది. ఆనాడు జరిగిన సమ్మెకు నాయకత్వం వహించినందున కామ్రేడ్ మహదేవయ్య కి చార్జిషీట్ ఇచ్చి కక్షపూరితంగా ఈనెల 8వ తేదీన ఉద్యోగం నుండి తొలగించిన నేపథ్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్,ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్‌ల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని తపాలా కార్యాలయాలు ముందర నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా కడప పోస్టల్ డివిజన్లో ఉన్న అన్ని పోస్ట్ ఆఫీస్ ల ముందర ఉద్యోగులు తక్షణమే తమ నాయకుడిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కడప జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప ప్రధాన కేంద్రంలో ఉన్న పోస్టల్ ఉద్యోగులందరూ పాల్గొనడం జరిగింది.

## దువ్వూరులో బస్సు షెల్టర్ ఏర్పాటు

### నెరవేరిన దువ్వూరు మండల ప్రజల కోరిక




దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో ఎట్టకేలకు బస్సు షెల్టర్ ఏర్పాటు అయింది. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రమైన దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి, రాజకీయ మండల నాయకులు,ప్రజలు తీసుకువెళ్లారు. అయితే ఆ బస్టాండ్ సమస్య నెరవేరక పోవడంతో ప్రస్తుతం బస్ షెల్టర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో స్థానిక మూడు రోడ్ల కూడలిలో బస్ షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ షెల్టర్ వల్ల మైదుకూరు నుండి ఆళ్లగడ్డకు పోవు ఆర్టీసీ బస్సులు అలాగే ప్రొద్దుటూరు బస్సులు కూడా ఆగేందుకు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ నందు ప్రయాణికులకు అవసరమైన ఫ్యాన్లు, కుర్చీలు అలాగే మంచినీటి సదుపాయం కూడా కల్పించారు. వచ్చే వారంలో శాసనసభ్యులు పుట్టా ధాకర్ యాదవ్ చేతుల మీదుగా దీనిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అలాగే త్వరలో మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన కూడా చేశారు. ఏది ఏమైనా ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్న బస్టాండ్ నిర్మాణం ఏర్పాటు అయినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు రోజులపాటు నిలిచిపోనున్న ఏపీజీబీ బ్యాంక్ సేవలు




కాశినాయన మేజర్‌న్యూస్ : ఏపీ గ్రామీణ బ్యాంకుల విలీనం.. ఐదు రోజుల పాటు నిలిచిపోనున్న సేవలు ఒకే గొడుగు కిందకు ఏపీలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు విలీన ప్రక్రియ కారణంగా ఐదు రోజుల పాటు సేవలకు అంతరాయం ఈ నెల 9న సాయంత్రం 6 నుంచి 13 ఉదయం 10 వరకు లావాదేవీలు బంద్ ఏటీఎం, యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు కూడా నిలిచిపోనున్నాయి.

## తెలుగుగంగ కాలువకు గండి..!

### నిర్లక్ష్యం వీడని నీటిపారుదలశాఖ

### మండిపడ్డ సీపీఐ ఏరియా కార్య దర్శి పిడుగు మస్తాన్



కలసపాడు, మేజర్‌న్యూస్ : తెలుగుగంగ ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు ఆరుగాలం సాగునీరు అందించాల్సిన కాలువకు గండిపడి నీళ్లు వృధా పోతున్నాయని సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్.కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్‌లు మండిపడ్డారు. కలసపాడు మండలం తెల్లపాడు దగ్గరలోనితెలుగుగంగ ప్రాజెక్టు ఎడమ కాలువకు పడిన గండి ని సీపీఐ బృందం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఎడమకాలువకు గండిపడి ప్రమాదకరంగా మారిం దన్నారు. గత రెండు నెలల క్రితం ఎడమ కాలువకు నీళ్లు వదలడంతో కట్టకు పడిన గండి బయటపడిందన్నారు. అప్పుడే నీటిపారుదల శాఖఅధికారులు పరిష్కారం చేయకుండా సిమెంట్ లైనింగ్‌కు పూత పూసి, పైనగండి కనిపించకుండా మట్టితో కప్పి మమా అనిపించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఇంజినీరింగ్ అధికారులుచేసి కట్టపై ఉన్న ముళ్ల పొదలు తొలగించిఉంటేనేడు ఈపరిస్థితి వచ్చేదికాదన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఈగండ్లు పడటానికి కారణంఅయ్యిందన్నారు.ఎడమకాలువ ద్వారా 30 చెరువులకు సాగు నీరు అందించాల్సి ఉంది.ఇలా గండి పడి ప్రమాదక రంగా మారడంతో రైతుల్లో భయాం దోళన మొదలైందన్నారు.ఎక్కడకట్ట తెగిపోలాలు ఎందుకు పనికి రాకుం డానాశనం చేస్తుందోనని భయపడి పోతున్నారన్నారు.కళ్లెదుటేనీళ్లుఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గాంధీ రోడ్డులోని రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు రోటరీ క్లబ్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి శ్రీశ్రీ హెూలీ స్టిక్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీ ట్రస్ట్ కార్యదర్శి ఎం వి ఎన్ ప్రభు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు హెూలిస్టిక్ హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ నరసింహారావు సీనియర్ రొటేరియన్ బేపారి జాకీర్ అహ్మద్ లు తెలియజేశారు ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ షుగర్ థైరాయిడ్ గుండె సంబంధిత వ్యాధులు ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన వ్యాధులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విరివిగా పాల్గొని పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి షేక్ బాబా పూర్వ అధ్యక్షులు ఎం సూర్యనారాయణ రెడ్డి మహమ్మద్ అయూబ్ ఖాన్ హెూలిస్టిక్ హాస్పిటల్స్ పి ఆర్వో ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెన్నూరు, మేజర్‌న్యూస్: రెండవ శనివారం దృష్ట్యా మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ల,లైన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.


## ఎస్పి నచ్చికేత్ విశ్వనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు జాకట్ విజయ శేఖర్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : నూతన ఎస్పీగా కడప జిల్లాకు బాధ్యతలు చేపట్టిన నచ్చికేత్ విశ్వనాథ్ ని ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ మాట్లాడుతూ దళితులపై జరిగే దాడులను అరికట్టి దాడి చేసిన వ్యక్తులను వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి తెలపడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ నేను వాటిపై విచారణ చేసి పునరావృతంకాకుండా చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కన్వీనర్ విన్సెంట్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యారాజ్, కడప యూత్ అధ్యక్షులు (అడ్వకేట్ ) జె.దినేష్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె.దీపక్ పాల్గొన్నారు.

## విమర్శలు మాని వీలైతే అభివృద్ధికి సహకరించాలి

### టిడిపి మండల కోఆర్డినేటర్ హుస్సేన్



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశి నాయన మండలం ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉండడంతో గత పది రోజుల క్రితం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆర్ అండ్‌బి మంత్రితో చర్చించారని కాశినాయన టిడిపి కోఆర్డినేటర్ హుస్సేన్ తెలిపారు. ఈ విషయంపై సోమవారం పనులు ప్రారంభమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు మా ఫిర్యాదుతో సమస్య పరిష్కారమైంది అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు నివేదిక రూపొందించి సోమవారం ఉదయం నుండి పనులు ప్రారంభించారు.. తమరు లేఖ రాస్తే పనులు ప్రారంభం అయ్యాయి అని ప్రచారాలు చేసుకోవడం సరికాదన్నారు. మధ్యాహ్నం ఫిర్యాదు చేస్తే సాయంత్రానికే పనులు ప్రారంభం అవుతాయా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## ఘనంగా భూమిరెడ్డి ఉమాదేవి జన్మదిన వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహం నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆయన సతీమణి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సతీమణి ఉమాదేవి నా జీవిత భాగస్వామిగా అనునిత్యం మంచి చెడుకు తోడుగా ఉంటూ నా జీవిత పయనంలో ప్రతి విషయంలో శుభాలు కలగాలని కోరుకుంటున్నటువంటి వ్యక్తి ఉమాదేవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సకల దేవతలను వేడుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు ఉమాదేవికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాలతో ఆర్. ఓ.ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాలతో చింతకొమ్మదిన్నె మండలం కడప కార్పొరేషన్ పరిధి 17వ డివిజన్, ప్రొఫెసర్స్ కాలనీ (సీఎంఆర్ పల్లి) లో గత మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ ప్లాంట్ పునరుద్ధరణకు కడప కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆర్థిక సహకారంతో ప్రభుత్వ పాఠశాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్, ప్రజలకు వినియోగించకపోవడం వల్ల నిరుపయోగంగా మిగిలింది. ఈ విషయం తెలుసుకున్న 17వ డివిజన్ టిడిపి సీనియర్ నాయకులు దాసరి వెంకటసుబ్బయ్య యాదవ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కి నివేదించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్లాంట్ పునరుద్ధరణకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుగుణంగా కడప కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ శర్మ శుక్రవారం ప్రొఫెసర్స్ కాలనీని సందర్శించి, ఆర్. ఓ. ప్లాంట్ పరిస్థితిని పరిశీలించారు. ప్లాంట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావడంపై చర్యలు ప్రారంభించామని, త్వరలో ప్యూరిఫైడ్ తాగునీరు స్థానికులకు ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాసరి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ, "వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్లాంట్‌ను వాడకపోవడం బాధాకరం. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుండడం సంతోషదాయకం," అని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, 17వ డివిజన్ పోలుగారి పల్లె పోలింగ్ బూత్ ఇంచార్జ్ అనగూరి హరినాథ్ రెడ్డి, 18వ డివిజన్ ఇంచార్జి సిరాజ్, టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, బాలాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలకు తూట్లు పొడిచిన బిజెపి

## 16న ప్రధాని మోడీ కర్నూలు పర్యటన పై సిపిఎం నిరసన

**కడప సిటి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాయలసీమకు 20 వేల కోట్ల రూపాయలతో డిక్లరేషన్ రూపొందించి సమగ్ర అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం విస్మరించిందని సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం వెనుకుబడిన ప్రాంతాలకు బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ, విభజన చట్టం హామీలు, ప్రత్యేక హెూదా, సాగునీటి పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి విద్యా వైద్యం పారిశ్రామిక అభివృద్ధి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి హామీల వర్షం కురిపించిన బిజెపి ప్రభుత్వం నేడు ఏ ఒక్కటీ అమలు చేసిన పాపాన పోలేదని ఆయన తెలిపారు. కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్లు మోడీ ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసేలా కూటమి నేతలు ఒప్పించే ప్రయత్నం చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు కడప నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఫిబ్రవరి 13న బిజెపి కర్నూల్ లో రాయలసీమ డిక్లరేషన్ పేరుతో వెనుకబడిన ప్రాంతాలకు 20 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేసిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతున్న నేపథ్యంలో బిజెపి డిక్లరేషన్ హామీని అమలు చేయాలని



ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ వెనుకబాటుతనానికి నేటికీ గురవుతున్నదని, ఈ ప్రాంతంలో విద్యా, ఉపాధి అవకాశాలు లేకుండా పోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు పడుతుందన్నారు. విభజన చట్టంలో కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల 25 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి, లక్ష మందికి పరోక్షంగా కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కోసం ప్రయత్నం చేయకపోవడం సిగ్గు చేటన్నారు. కర్నూల్ లో మోడీతో కలిసి రోడ్ షోలో పాల్గొంటున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని ఒప్పించి 20 వేల కోట్ల నిధులు ప్రకటించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులరెడ్డి, పార్టీ నాయకుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మట్కా బీటర్లు అరెస్ట్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మట్కా నిర్వహిస్తున్నారనే సమాచాకంతో మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సిఐ సదాశివయ్య తెలిపారు. శుక్రవారం టూ టౌన్ పోలీసు స్టేషను లో ఆయన మాట్లాడుతూ తనకు రాబడిన సమాచారం మేరకు శ్రీనివాస నగర్ కు చెందిన షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా తన ఇంటి ముందు మట్కా జూదం ఆడుతూ మరియు మట్కా చీటీలను షేక్ కరీముల్ల, షేక్ నాయబ్, రఘు, సన్న ముత్యాలు, పొట్టిపాడు నీలాధర్, సయ్యద్ ఖాజా, సుబ్బయ్య అనువారి వద్ద షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా అను మట్కా నిర్వాహకునికి సహకారం చేస్తున్నందుకు అందరినీ అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మట్కా చీటీలను, 6 సెల్ ఫోన్ లను మరియు రూ: 10,170/- స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడమైనదని వివరించారు. షేక్ గఫార్ అలియాస్ గన్నా అనునతను పాత నేరస్థుడన్నారు. మట్కా జూదం మరియు గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక నేరాలను అదుపు చేయాలంటే కచ్చితంగా ప్రజల యొక్క సహకారం ఉండాలని, కావున ప్రజలు అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరును గాని, చిరునామా గానీ పేర్లు గానీ గోప్యంగా వుంచుతామని వివరించారు.

## రేపు హిందు బంధువుల సమావేశం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 12 వ తేదీన కడప నగరంలోని ఎన్జీవో కాలనీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హిందూ బంధువుల సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీ మహాదేవుని కమిటీ వారు ఒక ప్రకటన తెలిపారు.కడప నగరంలో కార్తీక మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం ఆదిదంపతులైనటువంటి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం చేయాలని కడప నగర హిందూ పెద్దలు నిర్ణయించడం జరిగిందన్నారు.కడప నగరంలోని హిందు బంధువులు ఈ మహత్తర కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని శివ పార్వతుల ఆశీస్సులు పొందాలన్నారు. కావున హిందూ బంధువులు ఈనెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు కడప నగర ఎన్జీవో కాలనీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దకు చేరుకోవాలన్నారు. హిందూ బంధువులు, పెద్దలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతానికి తగు సలహాలు, సూచనలు అందజేయాలన్నారు.కార్యక్రమం విజయవంతానికి సమిష్టి కృషి అవసరమన్నారు. ప్రతి ఒక్క హిందూ బంధువును కమిటీ తరఫున ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు

# ఆరోగ్యకరమైన జీవనశైలితో జీవన ప్రమాణాలు మెరుగు

## నల్ల అల్లంలో ఔషధ గుణాలు.. పలు పరిశోధనల్లో వెల్లడి - వెల్నెస్ కోచ్ జె.సి.రెడ్డి

**పెండ్లిమర్రి, వై.వి.యు, మేజర్‌న్యూస్ :** చక్కటి జీవనశైలి, ఆరోగ్యకరమైన అలవాట్లు సహజ సిద్ధమైన ఉత్పత్తులతో తయారైన మందులను వినియోగించి ఆయు ప్రమాణాన్ని పెంచుకోవచ్చని హైదరాబాదుకు చెందిన వెల్నెస్ కోచ్ జె.సి. రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో "ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని" శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. వెల్నెస్ కోచ్ జె.సి. రెడ్డి మాట్లాడుతూ నల్ల అల్లం దుంపలు "(కెన్ఫీరియా పర్విఫ్లోరా)" సారంతో సహజ సిద్ధమైన క్యాప్షన్స్ రూపంలో ఉన్న విఆర్-4 మందు బిపి, థైరాయిడ్, క్యాన్సర్ , కాళ్ల నొప్పులు వంటి వ్యాధులకు చక్కగా పనిచేస్తుందన్నారు. పర్టిలిటి కోసం ఈ మందులు వాడవచ్చన్నారు సహజ సిద్ధమైన నల్ల అల్లం దుంపతో తో తయారైన ఈ మందును ప్రతి ఒక్కరూ వినియోగించ వచ్చున్నారు. మలేషియా కేంద్రంగా వోల్టాన్ ఇంటర్నేషనల్ సంస్థలో తయారైన ఈ మందు గురించి పరిశోధకులు 104 పరిశోధన పత్రాలను రాసి ధ్రువీకరించారని తెలిపారు. భారతదేశంలోకి ప్రవేశించి రెండేళ్లు పూర్తయిందన్నారు. మన శరీరంలో ఉన్న అన్ని రకాల విష పదార్థాలను బయటకు పంపించి ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. కణాల డ్యామేజ్ ను తగ్గించి కొత్త కణాలను అభివృద్ధి చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. నొప్పుల నుండి ఉపశ మనము కలిగిస్తోందన్నారు. పలువురి సందేహాలను నివృత్తి




చేశారు. విశ్వవిద్యాలయం జన్యు శాస్త్రశాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎల్. దాక్షాయణి, భూగర్భ శాస్త్ర శాఖ ఆచార్యులు ప్రొఫెసర్ వి సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసి డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, ప్రొఫెసర్ చంద్రమతి శంకర్, పి ఆర్ సి ఎల్ డైరెక్టర్ డాక్టర్ పి.సరిత, ఆచార్య ఏ. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ టి. చంద్రశేఖర్, ప్రొఫెసర్ రియాజున్నీసా, విద్యార్థులు, బోధ నేతల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు రిమ్స్ ఆవరణం లో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ వారి సహకారంతో కడప నగరం రిమ్స్ లో "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" ను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992, అక్టోబరు 10న డిప్యూటీ సెక్రటరీ జనరల్ రిచర్డ్ హంటర్ సహకారంతో తొలిసారిగా ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపబడింది, అప్పటి మానసిక కార్యదర్శి యూజీన్ బ్రాడీ సూచన మేరకు 1994లో తొలిసారిగా "ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం" అనే నేపథ్యంతో ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకున్నారు, ప్రపంచ దేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు, పౌర సమాజ సంస్థలతో ఉన్న సంబంధాలను ఉపయోగించి మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడంకోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ నిర్వాహణకు సహకారం లభిస్తోంది, మానసిక అనారోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపించే ప్రభావాలను దృష్టికి తీసుకురావడానికి వేలాదిమంది స్వచ్ఛంద కార్యకర్తలు ఈ వార్షిక అవగాహన కార్యక్రమాన్ని జరుపుకుంటారని తెలిపారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు, మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు, రోజువారి పని సమయంలో విరామం మరియు విశ్రాంతి తీసుకోండి, స్వీయ సంరక్షణకు



ప్రాధాన్యత ఇవ్వండి, ఆరోగ్యకరమైన ఆహారం తినండి, క్రమం తప్పకుండా వ్యాయామము చేయండి, పని సంబంధిత ఒత్తిడి అధికము అయితే వృత్తిపరమైన సహాయానికి వెనుకాడకండి, నల్సా (మానసిక అనారోగ్యం మరియు మేథో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు) పథకం, 2024, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మొదలు అంశాలను వివరించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ కడప మున్సిపల్ కార్పొరేషన్ నుండి మహావీర్ సర్కిల్ వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు, వైయస్సార్ కడప జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్లు, స్టూడెంట్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్, ప్రవీణ్ కుమార్, అక్బర్ అలీ, పారా లీగల్ వాలంటరీలు దశరథ రామిరెడ్డి జె.ఎల్.శ్రీనివాసరావు, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు పాల్గొన్నారు